# Telephone conversation between Prime Minister and H.E. Justin Trudeau, Prime Minister of Canada

June 16, 2020

# ప్రధాన మంత్రి మరియు కెనడా ప్రధాన మంత్రి గౌరవనీయ జస్టిన్ ట్రూడో మధ్య టెలిఫోన్ సంభాషణ

జూన్ 16, 2020

కెనడా ప్రధాన మంత్రి గౌరవనీయ జస్టిన్ ట్రూడోతో ప్రధాన మంత్రి నేడు టెలిఫోన్‌లో మాట్లాడారు.

కోవిడ్-19 మహమ్మారి కారణంగా తమ దేశాల్లో నెలకొన్న పరిస్థితుల గురించి నేతలు తాజా సమాచారాన్ని ఒకరికొకరు పంచుకున్నారు, అలాగే ఈ ఆరోగ్య మరియు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి అంతర్జాతీయ సహకారంపై అవకాశాల గురించి కూడా చర్చించారు.

కోవిడ్ తదనంతర పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా జరిగే విస్తృత చర్చల్లో మానవతా విలువలను పెంపొందించడం సహా భారత్-కెనడాల మధ్య భాగస్వామ్యం అనేది అందరికీ మేలు చేకూర్చే ఒక చోదక శక్తి కాగలదని వారు అంగీకరించారు.

డబ్ల్యూహెచ్ఓతో పాటు బహుళపక్ష సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నేతలు నొక్కిచెప్పారు, అలాగే ఆరోగ్యం, సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ అంశాల విషయంలో విభిన్న అంతర్జాతీయ వేదికలపై కలిసిమెలసి సన్నిహితంగా పనిచేసేందుకు అంగీకరించారు.

కెనడాలోని భారతీయ పౌరులకు ఇటీవలి కాలంలో కెనడా అధికారులు అందిస్తున్న సహకారం మరియు భారత్‌కు తిరిగివచ్చేందుకు కల్పిస్తున్న సదుపాయాలను ప్రధాన మంత్రి హృదయపూర్వకంగా కొనియాడారు. భారత్ నుంచి తిరిగివచ్చే కెనడా పౌరులకు అందిస్తున్న సదుపాయాలపై ప్రధాన మంత్రి ట్రూడో కూడా ఇదేవిధంగా తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

రానున్న రోజుల్లో తమ పరస్పర సంప్రదింపులను కొనసాగించాలని ఇరు నేతలు సమ్మతించారు. పెద్ద ఆర్థిక వ్యవస్థలు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉండాలని, భారత్ మరియు కెనడాలు అనేక ప్రపంచ సమస్యల విషయంలో సహజమైన ఏకాభిప్రాయాన్ని కలిగి ఉన్నాయని వారు అంగీకరించారు.

**న్యూఢిల్లీ**
**జూన్ 16, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.